## బిల్‌గేట్స్ వీడియో సమావేశంలో పాల్గొన్న కలెక్టర్

**ఒంగోలు, ప్రభాతవార్త**





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌లు రాష్ట్ర మంత్రులు, కార్యదర్శులతో కలిసి స్వర్ణాంధ్ర 2047 విజన్‌లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సంజీవని ప్రాజెక్టు, ఏఐ ఆధారిత వ్యవసాయం, విద్యా, ఆరోగ్య రంగాలలో చేపట్టిన ప్రాజెక్టులపై మైక్రో సాఫ్ట్ సహ వ్యవస్థాపకులు, గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ బిల్ గేట్స్‌తో కలిసి చర్చించారు. గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్‌గేట్స్‌తో వారి బృందం ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు ఈ చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను గురించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బిల్‌గేట్స్‌కు వివరించారు. ప్రాజెక్టు సంజీవని అమలుకు గేట్స్ ఫౌండేషన్ ఏఐ సాంకేతిక సహాయం అందించనున్నట్లు గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్‌గేట్స్ తెలిపారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్‌గా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## రూ. 40 లక్షలతో డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే దామచర్ల శ్రీకారం

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలు నగరంలోని వీఐపీ రోడ్‌లో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ డ్రైనేజ్ పనులను ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు స్థానికుల దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం దిశగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు జనార్దన్ రావు తెలిపారు ఈ కార్యక్రమంలో నగర్ మేయర్ గంగాడ సుజాత కమిషనర్ వెంకటేశ్వరరావు ఒడా చైర్మన్ షేక్ రియాజ్ కార్పొరేటర్ శాండిల్య టిడిపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు వర్షాకాలంలో నీరు నిలవడం వలన వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సీసీ డ్రైనేజ్ నిర్మాణానికి 40 లక్షల నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. వేగవంతంగా ఈ డ్రైనేజ్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు నగరంలో మౌలిక వసతులు సౌకర్యాలు కల్పించేందుకు స్థానికుల విజ్ఞప్తులు మేరకు తక్షణమే స్పందించి కార్యరంగంలో అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికను సిద్ధం చేసి అమలుపరుస్తున్నామని ఎమ్మెల్యే దామచర్ల పేర్కొన్నారు ఒంగోలు నగరంలో ప్రధాన రహదారిగా ఉన్న అల్లూరయ్య స్వీట్స్ దగ్గర నుండి వీఐపీ రోడ్డు వరకు డ్రైనేజ్ నిర్మిస్తామన్నారు ఈ డ్రైనేజ్ నిర్మాణం పనులు ప్రారంభం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు

## వైభవంగా స్వామివారి కల్యాణం

**ఉలవపాడు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**



మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని మన్నేటికోట లో కొలువై ఉన్న గంగా పార్వతీ సమేత అమరలింగేశ్వర స్వామి కళ్యాణం వైభవంగా జరిగింది. వేదమంత్రాలతో స్వామివారి కల్యాణ తంతును వేద పండితులు ఘనంగా నిర్వహించారు. కళ్యాణానికి చుట్టుపక్కల గ్రామాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## బీచ్ ఫెస్టివల్‌లో సంవర్ధవంతంగా విధులు నిర్వహించిన పోలీసు సిబ్బందికి అభినందనలు ఎస్పీ

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**



పాకాల బీచ్ ఫెస్టివల్‌ను రెండు రోజుల పాటు అహర్నిశలు కృషి చేసి విజయవంతంగా నిర్వహించిన పోలీస్ అధికారులు, సిబ్బంది, ట్రైనీ కానిస్టేబుళ్లు, హోమ్ గార్డులు మరియు ఎన్‌సీసీ విద్యార్థులను ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ మాట్లాడుతూ ఇరుకైన మరియు సింగిల్ రోడ్ ప్రవేశ మార్గాల్లో ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించడం, వీవీఐపీ మరియు విఐపీ ల కదలికలను సమన్వయం చేయడం, వినోద కార్యక్రమాలు జరిగిన ప్రాంతాల్లో ఎక్కువ మంది సందర్శకుల భద్రతను కల్పించమన్నారు. ముందస్తు ప్రణాళిక, 24 గంటల నిఘా మరియు సముద్రతీర రక్షణ చర్యల వల్ల ఎటువంటి అవాంఛనీయ సంఘటన కూడా చోటుచేసుకోలేదన్నారు. ఎక్కువ మంది ప్రజలు రావటం, ప్రత్యేక కార్యక్రమాలు మరియు వీఐపీ ల రాకపోకలు ఉన్నప్పటికీ సమగ్ర ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ, సముద్రతీర భద్రత, భారీ సంఖ్యలో ప్రజలను క్రమబద్ధీకరించడంలో ప్రతి అధికారి సమన్వయంతో పనిచేశారని అన్నారు. భద్రతా ఏర్పాట్లలో సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలు మరియు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, తక్షణ స్పందన బృందాలను సిద్ధంగా ఉంచామని తెలిపారు. ట్రాఫిక్ మళ్లింపులు, పార్కింగ్ సౌకర్యాలు మరియు ప్రజలకు పబ్లిక్ అడ్రాసింగ్ సిస్టం ద్వారా సూచనలు చేశామన్నారు.ప్రజల సహకారం వల్లే కార్యక్రమం సజావుగా పూర్తయిందని పేర్కొంటూ, జిల్లా పోలీస్ శాఖకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అన్ని విభాగాల సమిష్టి కృషితో ఈ కార్యక్రమం శాంతియుతంగా, సజావుగా మరియు విజయవంతంగా నిర్వహించబడిందన్నారు.

## జంపాని నాగేంద్రమ్మకు ఘననివాళి

**- పాల్గొన్న అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పార్టీ సమన్వయకర్త అశోక్ కుమార్, అద్దంకి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వైఎస్ఆర్సిపి నాయకులు వైవిభద్రారెడ్డి**

**జె.పంగులూరు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



మండలంలోని కొండమంజులూరు గ్రామంలో వైయస్ఆర్ సీపీ నాయకులు, మాజీ ఎంపీపీ జంపాని రవిబాబు మాతృమూర్తి జంపాని నాగేంద్రమ్మ దశ దిశ కర్మలకు అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్, అద్దంకి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు వైవి భద్రా రెడ్డి సోమవారం నాగేంద్రమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్సీపీ ప్రచార కమిటీ జాయింట్ సెక్రటరీ కోయి అంకారావు, రాష్ట్ర వైఎస్ఆర్సీపీ బూత్ కమిటీ జాయింట్ సెక్రటరీ పులికం కోటిరెడ్డి, పంగులూరు మండల పార్టీ కన్వీనర్ రాహుల్ శ్రీనివాసరావు, వైఎస్ఆర్సిపి పట్టణ అభివృద్ధి అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి, స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు ఆర్ సుబ్బారావు, మంద పురుషోత్తం, పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నారిలు, సీఆర్పీలకు వివోఏలకు శిక్షణ కార్యక్రమం

**జె. పంగులూరు ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



మండలంలోని స్థానిక వెలుగు కార్యాలయంలో ఏ.పీ.ఎం. సి.హెచ్. కోటేశ్వరరావు అధ్వర్యంలో స్వయం సహాయక సంఘ (ఎస్.ఎస్. జి) సభ్యుల జీవనోపాదుల సర్వే పై ఈనారీలు/ సీఆర్పీలు మరియు వి.వో.ఏ లకు శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. స్వయం సహాయక సంఘ సభ్యుల జీవనాపాదుల సర్వే 2026-2027 సంవత్సరంలో సీ.సీ క్లస్టర్ పరిధిలోని చందలూరు, ముప్పవరం, పంగులూరు గ్రామాలలో ఈ నారీ, సి. ఆర్. పి, వి.వో.ఏ లకు జీవనో పాదుల సర్వేకి సంబందించిన యాప్ ను డౌన్లోడ్ చేశారు. ఈ సందర్భంగా ఏ.పీ.ఎం సి.హెచ్. కోటేశ్వరావు మాట్లాడుతూ ప్రతి గ్రూపు సభ్యురాలు అందరూ ఏయే పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నారో ఆ వివరాలు అన్ని యాప్‌లో నమోదుచేయాలని, ఉదా: వ్యవసాయం, వ్యవసాయ కూలి,చిన్న చిన్న వ్యాపారాలు,గేదెలు, గొర్రెలు, మేకలు పెంపకం, ప్రైవేట్ ఉద్యోగాలు,కూరగాయల వ్యాపారం, పండ్ల వ్యాపారం మొదలగు వాటి పై జీవనోపాదుల ద్వారా వచ్చే ఆదాయం యాప్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో సీసీలు సల్మార్, సురేష్, చంద్రశేఖర్, ఈ.వో.ఏ లు పాల్గొన్నారు.

## మూడు రోజులకు ఒకసారి మంచినీళ్లు ఇవ్వాలని డిమాండ్

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

ఒంగోలు నగరంలోని 50 డివిజన్ జయ ప్రకాష్ కాలనీ ఎక్స్టెన్షన్‌లో కాలనీవాసులకు మూడు రోజులకు ఒకసారి మంచినీళ్లు ట్యాంకర్లు పంపించమని కోరుతూ మున్సిపల్ కమిషనర్‌కి అర్జీ ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జీ రమేష్ మాట్లాడుతూ రోజుకి 30 ట్యాంకర్లతో నీరు పంపిణీ చేసేవారు వారికి ట్యాంకర్లకు అద్దె చెల్లించిన కారణంగా ప్రైవేట్ ట్యాంకర్ల వారు 15 ట్యాంకర్లను ఆపివేయడం జరిగింది. ప్రస్తుతం 15 ట్యాంకర్ల ద్వారా పంపిణీ జరుగుతుంది. వెంటనే మూడు రోజులకు ఒకసారి మంచినీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ ట్యాంకర్లు పెంచాలని కోరారు.

# ప్రకాశం

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

## ఒరిగిన విద్యుత్ స్తంభాలు.. వేలాడుతున్న విద్యుత్ వైర్లు

**ఒంగోలు, ప్రభాతవార్త**





ఒంగోలు నుండి యరజర్ల వెళ్లే దారి పపక్కనే యరజర్ల దగ్గర నుండి స్వాతి పైప్స్ పక్కన వరకు దాదాపు 6 కరెంటు స్తంభాలు భాగా పక్కకు ఒరిగిపోయి కరెంటు తీగలు భాగా కిందకు వేలాడుతున్నాయి. విద్యుత్ హై ఒల్టేజీ సరఫరా వలన నిరంతరం రైతులు భయాంతో పనులు చేసుకుంటున్నారు. ఆ స్తంభాలు, తీగలు కింద పడిపోయే ప్రమాదం ఉంది. కనుక విద్యుత్ శాఖ వారు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదా సుధాకర్‌రెడ్డి కోరారు.

# అభివృద్ధి, సంక్షేమే ప్రభుత్వ ధ్యేయం

- ప్రజల నమ్మకాలను వమ్ము చేయను..
- వెలుగొండ జలాలతో సస్యశ్యామలం చేస్తాం..
- చేతనైతే అభివృద్ధికి సూచనలు చేయండి, అసత్య ప్రచారాలు మానుకోండి: ఎమ్మెల్యే కందుల

**మార్కాపురం, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:**



అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలకు మూడు హామీలు ఇవ్వడం జరిగిందని, జిల్లా సాధనతో ఒకటి పూర్తయిందని, వెలుగొండ ప్రాజెక్టు నీరు ఏడాదిలో పారించడం ద్వారా రెండవది పూర్తవుతుందని, తర్లు వాడు నుంచి మార్కాపురం నుంచి తర్లపాడు వరకు డబల్ రోడ్డు వేయించి మూడవ హామీని కూడా నెరవేర్చి ప్రజల నమ్మకాలను నిలబెడతానన్నారు. గత ప్రభుత్వాలు చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ కూడా సంక్షేమం, అభివృద్ధి అనే రెండు కళ్లతో ముందుకు సాగుతోందన్నారు. కానీ వైసీపీ నాయకులు డైవర్షన్ రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. బురదచల్లే కార్యక్రమానికి పాల్పడుతున్నారని, మెడికల్ కాలేజీ, ప్రభుత్వ ఆసుపత్రిపై అవాకులు చవాకులు మాట్లాడుతున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో ఐదు సంవత్సరాల్లో మెడికల్ కాలేజీకి రూ.22 కోట్లు మాత్రమే ఖర్చు చేయగా, తమ ప్రభుత్వం రెండు సంవత్సరాల్లోనే రూ.48 కోట్లు ఖర్చు పెట్టిందని గుర్తు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ రోజుకు 20 గంటలు శ్రమిస్తున్నారని చెప్పారు. ప్రజలు కూటమి ప్రభుత్వం చేస్తున్న పనులను గమనిస్తున్నారని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతానని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా చేయడం తమ ముఖ్య హామీ అని, జిల్లా ప్రకటనతోనే అభివృద్ధి దిశగా అడుగులు ప్రారంభమయ్యాయనిపేర్కొన్నారు.త్వరలోనే వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసి సాగు, త్రాగునీరు అందిస్తామని, చెరువు కట్టను మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేస్తామని తెలిపారు. అలాగే కంభం రోడ్, తర్లుపాడు రోడ్లను డబుల్ రోడ్లుగా మారుస్తామని వెల్లడించారు.వైసీపీ పాలనలో మార్కాపురం నియోజకవర్గానికి గణనీయమైన అభివృద్ధి జరగలేదని ప్రశ్నించిన ఎమ్మెల్యే, ఇప్పుడు ప్రభుత్వం దశలవారీగా హామీలు అమలు చేస్తోందని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టవద్దని, అభివృద్ధికి సహకరించాలని ప్రతిపక్ష నాయకులకు సూచించారు. నేను ఇక్కడే పుట్టి పెరిగాను. మన ప్రజలకు ఏమి అవసరమో నాకు తెలుసు. చేతనైతే అభివృద్ధికి సూచనలు చేయండి, కానీ అడ్డుపడవద్దు" అని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు.

## అందరి సహకారంతోనే పాకల బీచ్ ఫెస్టివల్ విజయవంతం

**- మంత్రి డోలా, సత్య**

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



అందరి సహకారంతోనే పాకల బీచ్ ఫెస్టివల్ విజయవంతం అయ్యిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డా. డోల శ్రీబాలవీరాంజనేయస్వామి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా రెండు రోజుల పాటు పాకల తీరంలో బీచ్ ఫెస్టివల్ను విజయవంతంగా నిర్వహించుకోవడం మరిచిపోలేని ఘట్టమని ఆనందాన్ని వ్యక్తం చేశారు. బీచ్ ఫెస్టివల్ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన జిల్లా ప్రజాప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సోమవారం ఒంగోలులోని సరోవర్ హోటల్ పక్కన ఉన్న దామచర్ల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పలు విషయాలు మాట్లాడారు. అతి తక్కువ సమయంలో బీచ్ ఫెస్టివల్ కు శ్రీకారం చుట్టి విజయవంతం చేసుకోగలిగామని తెలిపారు. ప్రధానంగా జిల్లా మంత్రి డా. డోల శ్రీ బాల వీరాంజనేయస్వామి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్ సి. రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధని గాజులతో పాటు అధికార యంత్రాంగం, జిల్లా పోలీసు వ్యవస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రం మొత్తం పాకల వైపు చూసిందన్నారు. 14, 15వ తేదీల్లో పాకల సముద్ర తీరం జన సంద్రం అయ్యిందన్నారు. అతి తక్కువ సమయంలోనే పాకల సముద్ర తీరంలో అన్నీ వసతులు ఏర్పాటు చేశాము. తీరానికి వచ్చే ప్రజలు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నీ వసతులు ఏర్పాటు చేశాము. మారిటైం బోర్డు పర్యాటక శాఖల ద్వారా "ఫెస్టివల్ కు నిధులు హెచ్చించినట్లు పేర్కొన్నారు. రెండు రోజులు పాటు ప్రజలు బీచ్ ఫెస్టివల్లో ఎంతో ఆనందంగా గడిపారని హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి ప్రకాశం ప్రజాప్రతినిధులు ఐక్యతకు ఈ బీచ్ ఫెస్టివల్ నిదర్శనంగా నిచిలిందన్నారు. ఎన్ని సమస్యలు ఉన్నా, ఇబ్బందులు ఉన్నా జిల్లా ప్రజాప్రతినిధులమంతా ఐక్యతగా ముందుకు పోతామని దామచర్ల సత్య స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు, కనిగిరి శాసన సభ్యులు డా. ఉగ్ర నరసింహరెడ్డి పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలంటూ ధర్నా

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



రాష్ట్రంలో 50 వేల మంది మున్సిపల్ ఉద్యోగులు కార్మికులను రాష్ట్ర బడ్జెట్లో తగు కేటాయింపులను విస్మరించారని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్ర బడ్జెట్లో జరిగిన అన్యాయం పై ఒంగోలు నగరంలో మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు ఈ ధర్నా ను ఉద్దేశించి జిల్లా యూనియన్ కార్యదర్శి కే శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెరుగైన వేతనాలు ఇస్తామని పాత బకాయిలను చెల్లిస్తామని 12వ పిఆర్సి కమిటీని మించి ఉద్యోగులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని గత బడ్జెట్లోనూ ప్రస్తుత బడ్జెట్లోనూ ఆ హామీలను ప్రభుత్వం మరచిపోయిందని విమర్శించారు పాలకులు మొదటగా గుర్తించేది మున్సిపల్ ఉద్యోగులు కార్మికులను మాత్రమేనని స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర పేరిట పెద్ద నెల మూడో శనివారం మున్సిపల్ కార్మికులను పక్కన పెట్టుకుని మీరే మా దేవుళ్ళని సేవకులని పొగిడే ప్రభుత్వ యంత్రాంగం నేతలు మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర కార్యదర్శి టి విజయమ్మ బి అరుణ ధనలక్ష్మి శ్రీను మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## నరసం జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఎంపిక

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



ఒంగోలు హౌసింగ్ బోర్డు కాలనీలోని నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) కార్యాలయంలో నరసం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు తేళ్ళ అరుణ అధ్యక్షతన నరసం సభ్యుల సాధారణ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో గత ఏడాది జరిగిన కార్యక్రమాల సమీక్షతోపాటు ,త్వరలో (మార్చి 29న) విజయనగరం లో జరగనున్న నరసం ఉత్తరాంధ్ర మహిళా సదస్సు గురించి చర్చ జరిగింది.ఈ సమావేశంలో ముందుగా నరసం ప్రకాశం జిల్లా శాఖ నూతన కార్యవర్గ సభ్యుల్ని ఎంపిక చేయడం జరిగింది. నరసం ప్రకాశం జిల్లా శాఖ నూతన అధ్యక్షురాలిగా పరాంకుశం కృష్ణవేణిని, ప్రధాన కార్యదర్శిగా రామచంద్రుని లక్ష్మీని, కోశాధికారిగా కనమర్లపూడి సావిత్రితోపాటు కొంత మందిని సభ్యులుగా ఎన్నికయ్యారు.ఈకార్యక్రమంలో నర సం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, రాష్ట్ర కోశాధికారి బీరం అరుణ, ప్రకాశం జిల్లా గౌరవాధ్యక్షురాలు వి.ఝాన్సీ దుర్గ, జిల్లా ఉపాధ్యక్షురాలు మారేపల్లి సూర్యకుమారి, రాష్ట్ర సలహాదారు డాక్టర్ నూనె అంకమ్మరావు పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు తమ అభినందనలు తెలియజేశారు.

## ఇళ్ల పన్నులను సత్వరమే చెల్లించి గ్రామాల అభివృద్ధికి నడుంబిగించండి

**సంతనూతలపాడు, ఫిబ్రవరి 16. ప్రభాతవార్త**



ఇంటి పన్నులను ప్రజలు సత్వరమే చెల్లించి గ్రామాల అభ్యున్నతకు పాటుపడాలని సంతనూతలపాడు ఎంపీడీవో డి. సురేష్ బాబు కోరారు. సంతనూతలపాడు మండలం గంగవరం, చంద్ర పాలెం, బొడ్డు వారి పాలెం గ్రామాల్లో జరుగుతున్న యు. ఎఫ్. ఎస్. సర్వేను ఎంపీడీవో. సురేష్ బాబు పరిశీలించి అనంతరం గ్రామస్తులతో ఆయన మాట్లాడారు. తదుపరి ఎస్. డబ్ల్యూ. పి.సి. కేంద్రాన్ని ఎంపీడీవో సురేష్ బాబు పరిశీలించారు. వర్మి కంపోస్ట్ తయారీని వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా సర్వే ప్రక్రియని వేగవంతం చేయాలని ఆయన సచివాలయం సిబ్బందిని ఆదేశించారు.కార్యక్రమంలో చంద్రపాలెం, బొడ్డువారిపాలెం పంచాయతీ అభివృద్ధి అధికారులు. ఎం. స్వాతి, టి. మోనిక, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో నగరేశ్వర స్వామి శాంతి కల్యాణం

*- దేవదేవుని కళ్యాణంలో పాల్గొని స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాలు సమర్పించిన మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు దంపతులు*

**చీమకుర్తి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**





మహ శివరాత్రి సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షత్రంలో శ్రీ పార్వతి సమేత శ్రీ నగరేశ్వర స్వామి వారి శాంతి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. మాజీమంత్రి శిద్దా రాఘవ రావు, లక్ష్మీ పద్మావతి దంపతులు స్వామి వారికి మధుపర్కాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ట్రస్టు సభ్యులు శిద్దా పాండురంగారావు సుధావలి దంపతులు, శిద్దా సుధాకర్, శిద్దా బాలాజీ దంపతులు, పలువురు ఉభయ దాతలు కళ్యాణంలో పాల్గొన్నారు. ఉభయగోదావరి గోదావరీ జిల్లాకు చెందిన వేద పండితులు ప్రవీణ్ శర్మ బృందం శాస్త్రోక్తంగా కళ్యాణ క్రతువు నిర్వహించారు శ్రీ పార్వతి సమేత నగరేశ్వర స్వామి వారి శాంతి కళ్యాణం ఆద్యంతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కల్యాణ వేదికను విశేష పూలతో అలంకరించారు. స్వామి వారి కల్యాణం కన్నుల పండువగా సాగింది.వేద మంత్రాల,మంగళ వాయిద్యాలతో కళ్యాణ సంబరాలు అంబరాన్ని తాకింది. ఆది దేవుని కళ్యాణం తిలకించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. కళ్యాణం అనంతరం స్వామి వారికి ఊంజల్ సేవ,ఏకాంత సేవ నిర్వహించారు. నగరేశ్వర స్వామి ఆలయ అర్చకులు శ్రీ హరికృష్ణ శర్మ బృందం భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.ఆల య అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ,హరి వెంకట కుమరా చార్యులు, స్వామి వారి కల్యాణం ఏర్పాటు నిర్వహించారు. శ్రీ శిద్దా వెంకటేశ్వర్లు,శ్రీమతి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం అందచేసారు.

## సంతపేట సాయిబాబా మందిరంలో వైభవంగా ముగిసిన మహాశివరాత్రి ఉత్సవాలు

- కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల దంపతులు..
- బ్రహ్మశ్రీ మఠంపల్లి దక్షిణామూర్తి అర్చకత్వంలో జరిగిన మహాశివరాత్రి వేడుకలు...

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలు సంతపేట షిరిడి సాయిబాబా మందిరంలో మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా సంపూర్ణమయ్యాయి. ఈనెల 12వ తేదీన ప్రారంభమైన శివరాత్రి ఉత్సవాలు ఐదు రోజులపాటు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. వేద పురోహితులు మఠంపల్లి దక్షిణామూర్తి అర్చకత్వంలో జరిగిన కళ్యాణ ఉత్సవం అధ్యంతం రమణీయంగా సాగింది. స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు ఆయన సతీమణి నాగసత్య లత దంపతులు పాల్గొన్నారు. ప్రత్యేకంగా అలంకరించిన వేదిక పైన స్వామివారి ఉత్సవ మూర్తులను కొలువ తీర్చిన పిమ్మట అర్చక బృందం కళ్యాణ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. మంగళ వాయిద్యాలు, మంత్రోచ్చారణ, విశేష హారతులు నడుమ సాగిన స్వామివారి ఆద్యంతం కమనీయంగా సాగింది. ఈ కార్యక్రమంలో భక్తుల విశేషంగా పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించి అనుగ్రహం పొందారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు అలహరి చంచలరావు దంపతులు, వ్యాపారవేత్త సిద్ధ హనుమంతరావు దంపతులు, భగీరథ కెమికల్స్ అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ శ్రీనివాసరావు దంపతులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా శ్రావణా నక్షత్ర శ్రీగిరి గిరిప్రదక్షిణ

- గోవింద నామ స్మరణతో మార్మోగిన శ్రీగిరి మాడా వీధులు

**ఒంగోలు కలెక్టరేట్ ప్రభాతవార్త**

శ్రీవారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రమును పురస్కరించుకొని మాఘ మాసం బహుళ చతుర్దశి, ఫిబ్రవరి 16, సోమవారము ఉదయం శ్రీగిరి గిరిప్రదక్షిణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీగిరి గిరిప్రదక్షిణ కార్యక్రమం ఒంగోలు నగరంలో అత్యంత శోభాయమానంగా భక్తియుతంగా జరిగినది. అడుగడుగునా భక్తుల నిరాజనాలందుకున్న ఇరుదేవేరులతో శ్రీ వేంకటేశ్వర స్వామి.శ్రీగిరి పాద పీఠం వద్దగల బాపూజీ గోశాలలో గోపూజ నిర్వహించి శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా తులసి, పుష్పమాలతో అలంకరించిన పల్లకిలో ప్రతిష్ట చేసి భక్తులు తమ భుజస్కందాలపై మోస్తూ. గోవిందనామావళి పలుకుతూ... చక్రతాళ్వార్ సెంగోల్, గరుడ, హనుమాన్, శంకు చక్ర త్రిపుండ్రాలను చేపట్టి జిల్లా కోర్టు, గ్రంథాలయం, కేశవ స్వామిపేట, భగీరథ మందిరం, వేప అంకమ్మతల్లి మందిరం, సీతారామపురం, గద్దలగుంట, రాజాపనగల్ రోడ్డు మీదుగా శ్రీగిరి చేరి అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో శ్రీగిరి గిరిప్రదక్షిణ కమిటీ అధ్యక్షులు రాధా రమణ గుప్తా జంధ్యం, కోశాధికారి వలేటి కృష్ణారావు, సహకార్యదర్శి నేరెళ్ల శ్రీనివాసరావు, ధనిశెట్టి రాము నాయుడు పావని దంపతులు, బొల్లినేని ఆంజనేయులు పద్మావతి దంపతులు, దేసు కృష్ణ, బొమ్మిరెడ్డి రాఘవరెడ్డి, గ్రంథి సుధీర్, తీగల సత్యవతి, జగదీశ్వరి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



6_6.qxd 2/17/2026 12:19 AM Page 1



# సుస్థిరమైన ఆదాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## - పీడీ నారాయణ




**బల్లికురవ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు సుస్థిరమైన ఉపాధి మార్గాలను గుర్తించి వారిని పారిశ్రామిక వేత్తలుగా మలచేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు పోతుందని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరక్టర్ టి.నారాయణ అన్నారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో జరిగిన మహిళల ఆదాయ వనరుల పెంపు శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి సభ్యురాలు ఇంటి వద్దకు వెళ్లి ప్రస్తుతం వారు చేసుకున్న జీవనోపాధి నుండి ఎంత ఆదాయం పొందుతున్నారు. ఆదాయం మరింతగా పెంపొందించుకునేందుకు వారు ఏం కోరుకుంటున్నారో పూర్తి వివరాలు యాప్‌లో నమోదు చేయాలన్నారు. సర్వేలో గుర్తించిన అర్హులైన మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించింది అన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని పేద కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి సాధించడం ద్వారా, మహిళా పారిశ్రామికవేత్తలుగా మారి మరికొందరికి ఆదర్శప్రాయం అవుతారన్నారు. ఈ నెల 18 నుండి ప్రారంభమయ్యే సర్వే నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయాలని సీఆర్పీలు వీఓఏలకు సూచించారు. ఏపీఎం రాజారావు మాట్లాడుతూ దారిద్ర రేఖకు దిగువన ఉన్న మహిళలకు, స్వయం సహాయక సంఘాలలోని సభ్యులు ఈ సర్వే ద్వారా పూర్తి స్థాయిలో లబ్ధి పొందుతారన్నారు.ఏపీఎం రాజారావు,మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రమాదేవి ఆధ్వర్యంలో నారాయణను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాసరావు, సీసీలు పేరయ్య, ప్రమీల, డేవిడ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌లో ఖబరస్తాన్‌కు దారి కోరిన ముస్లీం మత పెద్దలు

### - స్పందించి ఖబరస్తాన్‌కు అధికారులను పంపిన ఇన్‌చార్జి




**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో యర్రగొండపాలెం పట్టణంలోని జామియా మజీద్ వద్ద ఉన్న ఈద్గా ఆవరణలోని ముస్లిం ఖబరస్తాన్‌కు రహదారి సౌకర్యం లేకపోవడంతో ఈద్గాకు రహదారిని కోరుతూ ముస్లిం సామాజిక వర్గ ప్రజల తరుపున నియోజకవర్గ ముస్లిం మైనార్టీ నేత షేక్ ఇస్మాయిల్ పట్టణంలోని వివిధ మసీదులకు చెందిన మత పెద్దలతో కలిసి యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యులు ఎరిక్షన్‌బాబుకు వినతిపత్రాన్ని అందించిన విషయం తెలిసిందే. ముస్లింల వినతిని ఆలకించిన ఎరిక్షన్‌బాబు పట్టణంలోని జామియా మసీదు వద్ద రహదారి నిర్మించేందుకు ప్రతిపాదనలు తయారు చేయమని సంబంధిత అధికారులకు ఆదేశాలను ఇచ్చారు. ఆదేశాలను అందుకున్న అదికారులు జామియా మసీదు వద్దకు చేరుకుని పెద్దలతో కలిసి రహదారి నిర్మించే పరిసరాలను పరిశీలించారు. త్వరలో ప్రతిపాదనలను తయారు చేసి రోడ్డు నిర్మాణం చేపడతామని అధికారులు ముస్లిం మత పెద్దలకు తెలిపారు. అధికారులతో పాటు ముస్లిం మత పెద్దలు మౌలానా మమహ్మద్ హుస్సేన్, మౌలానా జుబేర్‌లతో పాటు మైనార్టీ ముస్లిం నేతలు ఉన్నారు.

## బడ్జెట్‌పై మీడియా సమావేశం ప్రశంసనీయమైన బడ్జెట్ అంటూ పొగడ్తా



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్‌పై యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు హర్షంవ్యక్తం చేశారు.యర్రగొండపాలెం పట్టణ నియోజకవర్గ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ బడ్జెట్ ప్రజా సంక్షేమానికి, రాష్ట్రానికి అమరావతి రాజధాని అభివృద్ధికి జోడెడ్ల బండిలా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టి బడ్జెట్ అభివృద్ధికి బాసటగా దూరదృష్టితో సంస్కారణల ఆధారిత బడ్జెట్ అని ఎరిక్షన్‌బాబు బడ్జెట్‌పై సుదీర్ఘ వివరణ ఇచ్చారు. ఏడాదికి ఏడాది వచ్చే మార్పులను అనుసరించి అన్ని రంగాలలో గణనీయమైన అభివృద్ధి చోటుచేసుకునేలా విజనరీ ఆలోచనతో రాష్ట్రానినన ప్రగతిపథంలో నడిపేలా ప్రణాళిక రచించడం గొప్ప విషయమని కొనియాడారు. బడ్జెట్ అశాంతం వెరసీ విజన్ 2047 లక్ష్యంగా బాబుగారు తన స్టైల్లో రాష్ట్రాన్ని పరుగులు పెట్టించడం బాబుగారికే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగల్‌రెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ సుబ్బారావు, పట్టణ పార్టీ అధ్యక్షులు పెరుమాళ్ళ మల్లిఖార్జున ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత



**మార్టూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫార్సు మేరకు ఇంకొల్లు మండలం హనుమోజిపాలెం గ్రామానికి చెందిన గోగులమూడి వీరకుమారికి అత్యవసర చికిత్స కొరకు ఎల్ఓసీ ద్వారా రూ.1,53,023 చెక్కు మంజూరవగా,సంబంధిత చెక్కును సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితులకు నాయకులు,కార్యాలయ ప్రతినిధులు అందజేశారు.

## శ్రీవెంకటేశ్వరస్వామి భక్త సమాజం ఆధ్వర్యంలో

### తిరుమల అన్నప్రసాదానికి కూరగాయలు అందజేత

**మార్టూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

శ్రీవెంకటేశ్వరస్వామి భక్త సమాజం, మార్టూరు వారి ఆధ్వర్యంలో 5వ పర్యాయం ఈ నెల 18న బుధవారం ఉదయం 10.30 గంటలకు కామేపల్లి గ్రానైట్స్, జొన్నతాళి నుండి కామేపల్లి లక్ష్మీ ప్రసాద్ వితరణతో తిరుమలలో జరుగు అన్నప్రసాద వితరణకు 10 వేల కేజీల కూరగాయలు పంపబడుచున్నాయి. 10 గంటలకు పూజా ప్రారంభించబడునని, పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించి, స్వామివారి కృపకు పాత్రులు కావాలని శ్రీవెంకటేశ్వరస్వామి భక్త సమాజం వారు తెలియజేశారు.

# విదేశీ వస్తువు వద్దు - స్వదేశీ వస్తువు ముద్దు



**మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విదేశీ వస్తువు వద్దు స్వదేశీ వస్తువు ముద్దు అన్న నినాదంతో జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణంలో సోమవారం ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అంటించారు. సీనియర్ బిజెపి నాయకుడు, భారతీయ జనతా కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కోశాధికారి బొంతల కృష్ణ నేతృత్వంలో పట్టణంలోని పేరంబజార్ నుండి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బొంతల కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్క భారతీయుడు విదేశీ వస్తువులను కొనుగోలు చేయకుండా బహిష్కరించాలని కోరారు. స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయడం వలన స్థానిక పరిశ్రమలు, కంపెనీలు అభివృద్ధి చెందుతాయని, దీనివలన అనేక మందికి జీవనోపాధి కూడా పెరిగే అవకాశం ఉంటుందన్నారు. స్వదేశీ వస్తువులను ప్రేమించమనే నినాదంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి సీనియర్ నాయకురాలు శాసనాల సరోజిని, మార్కాపూరం నియోజకవర్గ మాజీ అసెంబ్లీ కన్వీనర్ చిన్నయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు అల్లాకుల సుబ్బారావు, బిజెపి పట్టణ వైస్ ప్రెసిడెంట్ చలువాది మురళి, సోషల్ మీడియా కన్వీనర్ ధోగిపర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ని పరామర్శించిన మారెళ్ళ



**దర్శి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

దర్శి మండలం రామచంద్రాపురం గ్రామ సర్పంచ్ కర్ణా సుబ్బులు అనారోగ్యంతో బాధపడుతూ ఒంగోలు లోని అనీష్ కిడ్నీ సెంటర్‌హాస్పిటల్‌లో చికిత్స పొందుతుంది. సోమవారం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు హాస్పిటల్‌కి వెళ్లి ఆమెని పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు.

# 20 న దర్శిలో మెగా జాబ్ మేళా

**దర్శి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏపీఎస్ఎస్‌డీసీ), శ్రీ పొట్టి శ్రీరాములు డిగ్రీ కళాశాల వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 20న దర్శిలోని శ్రీపొట్టి శ్రీరాములు డిగ్రీ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహించబడును. ఈ మేళాలో బహుళ జాతీయ కంపెనీలు పాల్గొంటున్నాయి. ఇంటర్ నుండి డిగ్రీ వరకు అర్హత ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోగలరు. ఈ జాబ్ మేళాలో హెటిరో ల్యాబ్స్, యాక్సెస్ బ్యాంక్, కృష్ణపట్నం పోర్టు సెక్యూరిటీ, ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్స్,ముత్తూట్ ఫైనాన్స్,మాస్టర్ మైండ్స్,వరుణ్ మోటార్స్ వంటి 10 కంపెనీలకు పైగా పాల్గొంటున్నాయి. మొత్తం 500కి పైగా ఉద్యోగ ఖాళీలు అందుబాటులో ఉన్నాయి.జీతాలు రూ.11,000 నుండి రూ.22వేల వరకు ఉండగా కొన్ని కంపెనీలు ప్రోత్సాహకాలు, ఇతర భత్యాలు కూడా అందిస్తున్నాయి. మరిన్ని వివరాలకు 8897964505, 9963005209, ఏపీఎస్ఎస్‌డీసీ కమాండ్ కంట్రోల్ నెంబర్లు 9988853335, 8712655686, 8790118349, 8790117279 సంప్రదించాలన్నారు. ఈ జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు తప్పక హాజరై తమ కెరీర్‌కు మంచి ఆరంభం కల్పించుకోవాలని ఏపీఎస్ఎస్‌డీసీ అధికారి జె.రవితేజ కోరారు.

## ముండ్లమూరులో అగ్ని ప్రమాదం - రెండు ఎకరాలలో కాలిపోయిన చెట్లు



**ముండ్లమూరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

ముండ్లమూరు మండలం అగ్రహారం గ్రామంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. సిరివనం తోటలో ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని రెండు ఎకరాల మహాగణి చెట్లు పది మందికి చెందిన రైతులకు సంబంధించిన తోట దగ్ధమయ్యాయి. ఘటన స్థలానికి చేరుకుని మంటలు ఆర్పిన ఫైర్ సిబ్బంది. సుమారు లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని యజమాని తెలిపారు.

# బీసీ సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ



**దర్శి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

ఈ నెల 22న గుంటూరులో జరగబోతున్న బీసీ సింహగర్జనను జయప్రదం చేయాలని కోరుతూ దర్శిలోని గడియారస్తంబం సెంటర్లో గుంటూరు బీసీ సింహగర్జన సంబంధించిన వాల్ పోస్టర్‌ను రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మీసాల సామ్రాజ్యం సంఘ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఈనెల 22న జరగబోతున్న బీసీల సింహ గర్జన సభను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రంగారావు, వెంకటరావు, బీసీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెలుగు కార్యాలయంలో మండల స్థాయిలో వివిధ సర్వేలపై ప్రత్యేక శిక్షణ




**సంతనూతలపాడు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

సంతనూతలపాడులోని వెలుగు కార్యాలయంలో సోమవారం నాడు మండల స్థాయిలో ఎస్‌హెచ్‌జీ మహిళలు, జీవనోపాదులు సర్వేలపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమంను నిర్వహించారు.ఈ శిక్షణా కార్యక్రమానికి మండల వెలుగు ఏపీఎం టి.బాబురావు అధ్యక్షత వహించారు. గ్రూపుల్లో ఉన్న మహిళా సభ్యురాలు యొక్క నెల వారి ఆదాయం, వ్యయంలను యాప్ ద్వారా ఈ నారి, సీఆర్పీలు, వీఓఏలు ద్వారా నమోదు చేయాలని వెలుగు ఏపీఎం బాబురావుఈ సందర్భంగా పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు ఈ సర్వేను తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రతి కుటుంబం జీవనోపాధి, ఆదాయాలు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు పులగర మేరమ్మ, మండల సెక్రటరీ కాజా పద్మావతి, వెలుగు సీసీలు, పి.రామాంజనేయులు, సీహెచ్ శ్రీనివాసులు, వి.శ్రీనివాసులు, ఈనారిలు, సీఆర్పీలు , వీఏఓలు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్‌కు 45 అర్జీలు



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా దర్బార్ కు నియోజకవర్గ పరిదిలోని పలు నరగామాలకు చెందిన వివిద సమస్యలకు సంబంధించి 45 అర్జీలు వచ్చాయి. బాధితులు తమ తమ సమస్యలపై ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కి వివరించి తదుపరి వినతి పత్రాలు అందజేశారు. ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, నూతన పెన్షన్‌లు తదితర వాటికి అధికంగా అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమైక్య అధనయక్షులు మండవ జయంతిబాబు, సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, బాపట్ల పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి తన్నీరు శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, టీడీపీ నాయకులు డి.రామారావు, మద్దిరాల సుబ్బారావు, వై.రామబ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

## కోటయ్య, కోటేశ్వరరావులకు మాజీ మంత్రి నాగార్జున ఘన నివాళులు



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం మద్దులూరు, మంగమూరు గ్రామాల్లో మృతి చెందిన వైసీపీ నేతలు జంగాల పెద్ద కోటయ్య, గుండె కోటేశ్వరరావులకు సోమవారం నాడు ఆయా నరగామాల్లో మాజీ మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ మేరుగ నాగార్జున తదితరులు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బుడంగుంట విజయ, నాగేశ్వరరావు, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు మొలకలపల్లి సీతమ్మ, జడ్పీటీసీ దుంపా రమణమ్మ, మద్దులూరు సర్పంచ్ ఎం.శైలజ అమర్నాథ్, ఎంపీటీసీ కే.సుబ్బారావు, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు అబ్బూరి శంకరరావు, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు దమ్మాల శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ ఎస్‌కే అల్లి సాహెబ్, వైసీపీ నాయకులు ఏ.రమణారెడ్డి, ఎన్.మహేష్, పి.వెంకటరావు, పాలపర్తి వెంకారెడ్డి, అబ్బూరి కరుణాకర్, తెళ్ళ సురేషన, తెళ్ళ వీరభద్రయ్య తదితరులు వారికి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## చింతకుంటలో రాష్ట్ర సమాచార కమిషనర్ పర్యటన

### - గ్రామ సమస్యలపై ప్రత్యక్షంగా స్పందన



**మార్కాపురం, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త**

మార్కాపురం మండలం చింతకుంట గ్రామంలో సోమవారం చావలి సునీల్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్, పర్యటించారు. మార్కాపురం మండలం పరిధిలోని చింతకుంట గ్రామానికి సింగెపోగు వలి షారోన్ ఆహ్వానం మేరకు విచ్చేసిన కమిషనర్ కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలను కలుసుకొని వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. గ్రామస్తులు తాగునీరు, మౌలిక సదుపాయాలు తదితర సమస్యలను వివరించగా, కమిషనర్ సంబంధిత అధికారులతో చర్చించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం సింగెపోగు వలి షారోన్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన తేనేటి విందులో కమిషనర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది.ఈ పర్యటనలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని సింగెపోగు శ్యాంబాబు తెలిపారు.

# సుప్రీంకోర్టు ఆదేశాన్ని స్వాగతించిన ఎంపిజె




**మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

ప్యాకేజ్డ్ ఆహారంపై హెచ్చరిక ముద్ర తప్పనిసరిగా ఉండాల్సిందేనని జారీ చేసిన సుప్రీంకోర్టు ఆదేశాన్ని యంపీజే స్వాగతిస్తుందని మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.ప్రజల ఆరోగ్యంతో ఆట్లాడుకోవడం మానుకోవాలని సుప్రీంకోర్టు భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ)ను హెచ్చరించడాన్ని, అలాగే ఆరోగ్యం ప్రజల ప్రాథమిక హక్కు అని స్పష్టం చేయడం, ప్రజారోగ్యం విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం భారత పౌరులకు ఆహార భద్రత కల్పించిందని, అయితే దేశంలో,రాష్ట్రంలో కల్తి మరియు రసాయనాలతో ఆహారపదార్థాలను,వస్తువులను ఇష్టారాజ్యంగా తయారుచేసి విక్రయిస్తున్నప్పటికి నిమ్మకు నీరెత్తినట్లు ఉండటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజల ప్రాణాలతో ఆట్లాడుకోవడం తగదని అబ్దుల్ రజాక్ హెచ్చరించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 13 జిల్లాల నుంచి 28 జిల్లాలుగా మారిన ఫుడ్ సేఫ్టీ అధికారులు (ఇన్స్పెక్టర్లు) జిల్లాకు ఇద్దరు చొప్పున ఉండటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, కేవలం అడపాదడపా ఫుడ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు చేయడం తప్ప క్షేత్రస్థాయిలో సరైన పర్యవేక్షణ లేకపోవడాన్ని, ఈ ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలకు ఎంత విలువ ఇస్తున్నాయో ఇట్టే అర్థం చేసుకోవచ్చని ఎద్దేవా చేశారు. ప్రజల ఆహార భద్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే ఫుడ్ సేఫ్టీ అధికారులను పెంచాలని, అలాగే ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు ముమ్మరం చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని రజాక్ కోరారు.

# అన్నాక్యాంటీన్‌కు ఏపీపీ వితరణ



**కందుకూరు పిబ్రవరి 16,ప్రభాతవార్త**

కందుకూరులోని అన్నాక్యాంటీన్‌కు సోమవారం స్థానిక అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వలేటి శ్రీధర్ నాయుడు తన సతీమణి మాజీ సర్పంచ్ విజయలక్ష్మిలు చేయూత నిందించారు.ఇందులో బాగంగా క్యాంటీన్‌లో పలువురుకి ఆహారపదార్ధాలుతో పాటు స్వీట్లు,సమోసాలు అందజేశారు.ప్రముఖ న్యాయవాది స్వర్గీయ వలేటి తిరుపతనాయుడు జ్ఞాపకార్ధం వారసత్వరీత్యా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుఏపీపీ శ్రీధర్‌నాయుడు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వలేటి శ్రీధర్‌నాయుడుదంపతులతోపాటు,వలేటి మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

# పెదపవనిలో వైసీపీ కమిటీల ప్రక్రియ పూర్తి

### - అధ్యక్షుడుగా పయాజ్ ఎంపిక



**లింగసముద్రం ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

మండలంలోని పెదపవనిలో సోమవారం వైసీపీ గ్రామకమిటీతోపాటు అనుబందసంఘాల ఎంపిక చేపట్టారు.ఇందులో బాగంగా గ్రామకమిటీ అధ్యక్షుడుగా పఠాన్ ఫయాజ్‌ను ఏకగ్రీవంగా ఎంపికచేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నోటి వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ గ్రామకమిటీలను బలోపేతం చేయాల్సిన ఆవశ్యకతను ఆయన గుర్తుచేశారు.వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ నేతృత్వంలో ఈ ప్రక్రియను పారదర్శకంగా పూర్తిచేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందా కొండయ్య,ఎంపీటీసీ సభ్యులు షేక్ఆలీ,షేక్ రసూల్,సయ్యద్‌షరీఫ్,పఠాన్ జానీ,తమటం కమలాకర్‌రెడ్డి, అన్నెబోయినపల్లి మాజీ సర్పంచ్ చీమలశ్రీనివాసులు,డబ్బుగొట్టు కాలేష్‌తోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌తో ఎమ్మెల్యే



**కందుకూరు పిబ్రవరి 16,ప్రభాతవార్త**

కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం ప్రకాశం జిల్లా కలెక్టర్ జి.రాజాబాబుని ఒంగోలులోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన కలెక్టర్‌తో చర్చించారు.

# ఈ నెల18న కళాశాలలో కవి సమ్మేళనం

**కందుకూరు పిబ్రవరి 16,ప్రభాతవార్త**

ఈ నెల 18న కందుకూరు టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ స్వయంప్రతిపత్తి కళాశాల నందు నవయువ కమిసమ్మేళన కార్యక్రమం నిర్వహించనున్నారు.అంతర్జాతీయ మాతృబాషాదినోత్సవం సందర్భంగా విశ్వసాహితీకళావేదిక మరియు కళాశాల తెలుగువిబాగంల సంయుక్తంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు కళాశాలప్రిన్సిపల్ డా॥రవికుమార్ తెలిపారు.ఉదయం 10గ॥లకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి,గాయకులు డా॥ గజల్ శ్రీనివాస్,కళావేదిక వ్యవస్థాపకులు కొల్లి రమావతి,కవి,రచయిత, నటులు,రంగిశెట్టిరమేష్,డా॥బి.వి.రమణలు,డా॥కె.సుజాతలు హాజరవుతున్నట్లు ప్రిన్సిపాల్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినీ విద్యార్థులు రచించిన కవితలు పఠనంతోపాటు ప్రముఖులకవితాగానం,కవి సమ్మేళనం నిర్వహించనున్నారు.కావున కళాకారులు, కళాభిమానులు,కళాపోషకులుతోపాటు ఆసక్తిగల ప్రజలంతా హాజరుకావాలని ఆయన కోరారు.

## మెగా మెడికల్ క్యాంపు కార్యక్రమాన్ని అభినందించిన

## ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి




**మార్కాపురం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంగా శ్రీశైలం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దర్శనార్థం పాదయాత్రగా వెళ్తున్న శివభక్తుల ఆరోగ్య పరిరక్షణ కోసం Lee Pharma సహకారంతో ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్ద దోర్నాల పట్టణంలో ఈ నెల 14వ తేదీ నుండి ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించిన విషయం తెలిసిందే. భక్తుల ఆరోగ్యాన్ని కాపాడే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ మహత్తర సేవా కార్యక్రమం భక్తులకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోంది.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యుడు, బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి మెడికల్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా పెద్ద దోర్నాలలో నిర్వహిస్తున్న మెగా మెడికల్ క్యాంపు యొక్క ముఖ్య ఉద్దేశ్యం, భక్తులకు అందిస్తున్న వైద్య సేవలు, ఉచిత మందుల పంపిణీ, వైద్య పరీక్షలు తదితర వివరాలను ఎమ్మెల్యేకి వివరంగా తెలియజేశారు.ఈ సేవా కార్యక్రమం గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే కందుల.. ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. మహాశివరాత్రి సందర్భంగా పాదయాత్రగా వెళ్లే శివభక్తులకు వైద్య సేవలు అందించడం ఒక గొప్ప సేవా కార్యక్రమమని, భక్తుల ఆరోగ్య రక్షణ కోసం ట్రస్ట్ తీసుకున్న ఈ కార్యక్రమం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. భక్తుల పట్ల సేవాభావంతో పనిచేస్తున్న ట్రస్ట్ సభ్యుల సేవాస్ఫూర్తి ప్రశంసనీయమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు.సమాజానికి ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ మాలపాటి వెంకటరెడ్డి, మాజీ చైర్మన్ రీ గుంటక సుబ్బారెడ్డి,మండల టిడిపి అధ్యక్షుడు కాకర్ల శ్రీనివాసులు, ట్రస్ట్ సభ్యులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.శివుని దివ్య ఆశీస్సులతో,మానవ సేవే మాధవ సేవ" అన్న భావనతో నిర్వహిస్తున్న ఈ మెగా మెడికల్ క్యాంపు భక్తుల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ సేవాస్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తోంది.



## ఫిబ్రవరి 28కు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాయిదా



**మార్కాపురం, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త**

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఈ నెల 17 వ తేదీన మంగళవారం నిర్వహించాల్సిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం అనివార్య కారణాల వల్ల వాయిదా పడినట్లు మున్సిపల్ అధికారులు ప్రకటించారు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం 17న జరగాల్సిన ఈ సమావేశాన్ని ఫిబ్రవరి 28వ తేదీకి మార్చినట్లు వెల్లడించారు. ఈ మార్పుకు సంబంధించి అధికారిక ఉత్తర్వులు ఇప్పటికే జారీ చేసినట్లు తెలిపారు. కౌన్సిల్ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు కొత్త తేదీ ప్రకారం సమావేశానికి హాజరుకావాలని అధికారులు కోరారు.

## పట్టణ అభివృద్ధికి మరో ముందడుగు

### - చెరువు కట్ట ఆర్అండ్‌బీ రోడ్డుకు శ్రీకారం మార్కాపురం రూపురేఖలు మారనున్నాయి

### - ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



**మార్కాపురం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

పట్టణంలోని అత్యంత కీలకమైన మార్కాపురం చెరువు కట్ట ప్రాంతంలో ఆర్అండ్‌బి రోడ్డుకు స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సోమవారం ఉదయం 10 గంటలకు శంకుస్థాపన చేశారు. పట్టణ అభివృద్ధికి దోహదపడే ఈ రహదారి నిర్మాణంతో రాకపోకలు సులభతరం అవుతాయని, చెరువు పరిసర ప్రాంతాలకు మరింత ప్రాధాన్యం లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. చెరువు కట్ట ప్రాంతం ప్రజలకు విశ్రాంతి, వినోద కేంద్రంగా మారేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆర్అండ్‌బి విభాగం ఆధ్వర్యంలో నాణ్యమైన ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్, మార్కాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకట రెడ్డి, నీటి సంఘం చైర్మన్ డి శ్రీనివాసరెడ్డి, టీడీపీ నాయకులు పఠాన్ ఇబ్రహీం ఖాన్, కాకర్ల శ్రీను, ఖాన్, మర్రి కొండలు, జనసేన నాయకులు విజయరావు వెంకట నరసింహారావు, స్థానిక ప్రజలు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రీ పబ్లిక్ పరీక్షలు తనిఖీ చేసిన ఎంఈఓ



**రాచర్ల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

పదవ తరగతి వందరోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మండలంలోని చోళవీడు, రాచర్ల జడ్పీ హైస్కూల్లలో జరుగుతున్న 10వ తరగతి ప్రీ పబ్లిక్ పరీక్షలను మండల విద్యాశాఖ అదికారి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుతం జరుగుతున్న ప్రీ పబ్లిక్ పరీక్షలను బాగా రాయాలని అదేవిధంగా త్వరలో జరగబోయే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను కూడా బాగా ఎక్కువ మార్కులు సాధించే విధంగా సన్నద్ధం కావాలని సూచించారు. పబ్లిక్ పరీక్షలపై విద్యార్థులు భయాన్ని విడిచి మనో ధైర్యాన్ని కలిగించుకోవాలన్నారు. ప్రీ పబ్లిక్ పరీక్షల ఫలితాల కంటే మెరుగ్గా పబ్లిక్ పరీక్షల్లో మార్కులు సాధించే విధంగా విద్యార్థులు కృషిచేయాలన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు రామ్ నాయక్‌తో కలిసి టెన్త్ క్లాస్ స్టడీ అవర్స్‌ను ఆయన పర్యవేక్షి    ంచారు.

## ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమాల పోస్టర్ ఆవిష్కరణ



**రాచర్ల, ఫిబ్రవరి 16 ,ప్రభాతవార్త**

ఉల్లాస్ అక్షర ఆంధ్ర ద్వారా జరిగే కార్యక్రమాలకు సంబంధించిన గోడపత్రికను మండల ఎంపిడిఓ ఎస్ వెంకటరామి రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎస్ వెంకటరామి రెడ్డి మాట్లాడుతూ సెంటర్స్ నిర్వహించే ప్రదేశాల్లో పోస్టర్ల ప్రదర్శన చేయాలని అన్నారు. సచివాలయాల పరిధిలో జరిగే కార్యక్రమాన్ని డిస్ప్లే చేస్తే మహిళలకు అవగాహన కలుగుతుందన్నారు. అదేవిధంగా చదువు నేర్పించే మహిళల నమోదు ప్రతిరోజు యాప్‌లో నమోదు చేయాలని, వివోఏలకు ఉపాధి సిబ్బందికి తెలియజేశారు. కార్యక్రమాల విజయవంతానికి అందరు కృషిచేయాలన్నారు.డిఆర్డిఏ, ఉపాధిసిబ్బంది కార్యక్రమాన్ని పర్యవేక్షి    స్తుండాలన్నారు. కార్యక్రమంలో ఉల్లాస్ పర్యవేక్షకులు రవీంద్రారెడ్డి, ఏపిఎం నరేష్, ఏపీవో మహాలక్ష్మి    ్మ, సిసిలు వెంకటయ్య కృష్ణయ్య, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే డేటా త్వరితగతిన పూర్తి చేయాలి

### - వెలుగు ఏపిఎం కె.నరేష్






**రాచర్ల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

ఎస్‌హెచ్‌జి, ఇన్కమ్ ప్రొఫైల్ సర్వే డేటా త్వరగా పూర్తి చేయాలని వెలుగు ఏపిఎం కె నరేష్ అన్నారు. సోమవారం రాచర్లలో ఈనారి,సీఆర్పీఎస్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు. శిక్షకులు ఎస్‌హెచ్‌జి కుటుంబాల వివరాలు, వారు చేస్తున్న జీవనోపాదుల కార్యక్రమాలు యూనిట్స్ పెట్టుబడి ఖర్చులు ఆదాయ వివరాలు, ఇన్కమ్,ప్రొఫైల్ యాప్ ద్వారా నమోదు చేయాలన్నారు. ఒక్కొక్క ఈనారి సిఆర్పిలకు 10గ్రూపుల చొప్పున ఆన్లైన్లో ట్యాగ్ చేయుట గురించి తెలియజేసి కేటాయించిన 10గ్రూపుల జీవనోపాదుల వివరాలు సర్వేలో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య ఓబిలు, సిసిలు వెంకటయ్య కృష్ణయ్య, అకౌంటెంట్ రాజకుమారి, వివోఏలు, ఈనారి, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## పలుకూరి ప్రభుదాస్‌కు దద్దాల పరామర్శ



**కనిగిరి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

వైసీపీ జిల్లా పార్టీ మున్సిపల్ వింగ్ కార్యదర్శి పలుకూరి భాస్కర్ తండ్రి పలుకూరి ప్రభుదాస్ టకారిపాలెం వద్ద నిన్న జరిగిన ప్రమాదంలో గాయపడి కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పార్టీ నాయకులతో కలిసి సోమవారం సాయంత్రం ప్రభుత్వ హాస్పిటల్‌లో ప్రభుదాసుని పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి గల కారణాలు ఆరాతీసి,చికిత్సకు సంబంధించిన వివరాలు, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుదాస్ త్వరగా కోలుకోవాలని దద్దాల నారాయణయాదవ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గఫార్,మడతల కస్తూరిరెడ్డి, సూరసాని మోహన్‌రెడ్డి, రాచపూడి మాణిక్యరరావు, పులి శ్రీనివాసులురెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, యర్రబల్లి దేవరాజ్, షేక్ మీరావలి, సిగా కృష్ణారావు, కంటూ గురవయ్య, మద్దిశెట్టి భారతి, బత్తుల శ్రీనివాసులు, తిండి రాజా, సైకం ఏడుకొండలురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే బడ్జెట్

### - కూటమి బడ్జెట్‌కి ఉగ్ర నరసింహారెడ్డి హర్షం





**కనిగిరి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలోనడిపించే బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచనలు రాష్ట్రాన్ని పునరుజ్జీవింపజేస్తాయని ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. సోమవారం కనిగిరి అమరావతి మైదానంలో విలేకర్లతో మాట్లాడిన ఆయన ఇటీవల కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఆమోదం వ్యక్తం చేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లాకు తాగునీరు వరప్రసాదంగా వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిధులు కేటాయించారు అని చెప్పారు. జిల్లా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ బడ్జెట్ సమగ్ర అభివృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు. జిల్లాలో ఉద్యాన పంటలకు హార్టికల్చర్ హబ్‌గా మారే విధంగా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. కనిగిరి ప్రజల 50 ఏళ్ల కల అయిన రైల్వే సౌకర్యం త్వరలో నెరవేరనుందని, కనిగిరి- హైదరాబాద్ కనిగిరి - గుంటూరు రైళ్లు త్వరలో నడుస్తాయని వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, రైతులు సహా ప్రతి వర్గం ప్రజల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని ఈబడ్జెట్ రూపుదిద్దుకుందని ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రం విధ్వంసం దిశగా వెళ్లింది. ప్రజలు నరకాన్ని అనుభవించారు. ఇప్పుడు ఆ పాఠం గుర్తుంచుకుని 2029లో వైసీపీ పగటి కలలు కనడమే అని ఎద్దేవ చేశారు. కనిగిరిలో ట్రిపుల్ ఐటీ కోసం భూమి పూజ త్వరలో జరగనుందని పీసీపల్లి మండలంలో రిలయన్స్ కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్, ఎంఎస్‌ఎంఈ పార్కు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. పాకల బీచ్ ఫెస్టివల్ నిర్వహణతో ప్రజల్లో ఉత్సాహం నెలకొందని పేర్కొన్నారు. కనిగిరి నియోజకవర్గంలోని ఇంటింటికి తాగునీరు పథకం కొనసాగుతోందని అన్నారు. రైతు పక్షపాతిగా నిలిచిన కూటమి ప్రభుత్వం నాయకత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ చొరవతో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాను అని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. ఉగాది నాటికి టిడ్కో గృహాలు లబ్దిదారులకు పంపిణీ చేయనున్నామని, అనంతరం చాకిరాల ప్రాంతంలోని టిడ్కో గృహాలను పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంపీపీ దంతులూరి ప్రకాశం, ముచ్చుమారి చెంచిరెడ్డి, షేక్ ఫిరోజ్, తమ్మినేని వెంకట్‌రెడ్డి, రోషన్ సంధాని, అహ్మద్, పెన్నా వెంకటేశ్వర్లు, గుడిపాటి ఖాదర్, అచ్చాల రవి, బుల్లా బాలబాబు, సానికొమ్ము తిరుపతిరెడ్డి, పాతూరు నాగ, పీఏసీఎస్ చైర్మన్ అద్దంకి రంగబాబు, గాయం తిరుపతిరెడ్డి, ఇస్మాయిల్ వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం - దద్దాల





**కనిగిరి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహద పడతాయని, స్నేహభావం పెంపొందు తుందని కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పేర్కొన్నారు.మహా శివరాత్రిని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో కనిగిరి గార్లపేట రోడ్డులో గల వృద్ధాశ్రమం వెనుక గ్రౌండ్‌లో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుందని, పోటీల్లో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. ఈ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి బొంబాయి బ్లాస్టర్స్,రెండవ బహుమతి హెచ్‌ఎంపాడు క్రికెట్ క్లబ్, మూడవ బహుమతి కనిగిరి మండలం అజీస్‌పురం జట్లు గెలుపొందాయి. విజేతలుగా నిలిచిన జట్లను దద్దాల నారాయణ యాదవ్ అభినందించి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ టోర్నమెంట్‌కు సహకరించిన దాతలు ప్రథమ బహుమతి దద్దాల నారాయణ యాదవ్ రూ.25,116, ద్వితీయ బహుమతి టి.రాజారెడ్డి రూ.17,116, తృతీయ బహుమతి ఎంబీఎస్ టెక్నాలజీస్ రూ.10,116, షీల్డ్ దాతబాదం అంజిరెడ్డి, టెంట్ హౌస్ దాతలు తోక బ్రహ్మయ్య యాదవ్, గోకుల్ టీస్టాల్ బీఎస్ఆర్‌రెడ్డి, అభినయ సెలక్షన్స్, వాటర్ దాత ఆర్‌ఎస్సార్ మ్యానుఫాక్చరింగ్ కంపెనీ, మాన్ ఆఫ్ ది మ్యాచ్ అండ్ సిరీస్ దాత ప్రైమ్ ఇన్ఫోటెక్ ఐటీ సొల్యూషన్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గఫార్, మడతల కస్తూరిరెడ్డి,రాచపూడి మాణిక్యరరావు, సిరుప గోవర్ధన్‌రెడ్డి, కంటూ గురవయ్య, యర్రబల్లి దేవరాజ్, తిండి రాజారెడ్డి,సైకం ఏడుకొండలురెడ్డి, షేక్ షరీఫ్,వంకదారి రాజా, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ విద్యార్థి మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలి

### - ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా - రోడ్డుపై నిరసన





**సింగరాయకొండ, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

మండలంలోని మూలగుంటపాడు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్‌లో ఆరో తరగతి చదువుతున్న 11 ఏళ్ల విద్యార్థి సయ్యద్ తౌషిక్ అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన సింగరాయకొండలో కలకలం రేపింది. కనిగిరి పట్టణానికి చెందిన సయ్యద్ అలీరెండవ కుమారుడు తౌషిక్ గత ఏడాది నుంచి సింగరాయకొండలోని కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందుతూ అనుబంధ వసతి గృహంలో ఉంటున్నాడు.శనివారం సాయంత్రం స్నానం చేయడానికి బాత్రూంకు వెళ్లిన తౌషిక్ ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో తోటి విద్యార్థులు గమనించారు. బాత్రూంలోకి వెళ్లి చూడగా అతను అపస్మారక స్థితిలో పడివున్నాడు. వెంటనే యాజమాన్యానికి సమాచారం ఇవ్వగా సమీప ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడికి చేరుకునే సరికి అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు సమాచారం.తల్లిదండ్రులకు సమాచారం అందించగా వారు హుటాహుటిన చేరుకుని కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అయితే విద్యార్థిని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వదిలేసి యాజమాన్యం వెళ్లిపోయిందని తల్లిదండ్రులు ఆరోపించారు. దీంతో కోచింగ్ సెంటర్ వద్ద అర్ధరాత్రి పెద్దఎత్తున ఆందోళన చోటుచేసుకుంది. కొంత సామగ్రిని ధ్వంసం చేశారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అనుమానాస్పద మృతిగా ఆదివారం కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ ఒంగోలుకు తరలించారు. మార్చురీ వద్ద తల్లిదండ్రులు, బంధువులు ధర్నా చేపట్టి కోచింగ్ సెంటర్ యాజమాన్యం అయిన రామిరెడ్డి, చైతన్య, వార్డెన్ బాబ్జీలను అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెండు రోజులైనా సంబంధిత యాజమాన్యంపై చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తూ సోమవారం తల్లిదండ్రులు ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద రోడ్డుపై పడుకొని నిరసన తెలిపారు.కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.ఈ కేసు దర్యాప్తులో సింగరాయకొండ పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తల్లి మోలాబీ ఆరోపించారు.సాయంత్రం 5:08 గంటలకు తన కుమారుడు మాట్లాడాడని, 5:11 గంటలకు ఆత్మహత్య చేసుకున్నాడని యాజమాన్యం సమాచారం ఇచ్చిందని,మూడు నిమిషాల్లో ఎలా జరిగిందని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. తరచు వార్డెన్ బాబ్జి తౌషిక్‌ను కొట్టడం, బెదిరించడంతో గతంలో కూడా యాజమాన్యానికి ఫిర్యాదు చేయడం జరిగిందని వారు ఎటువంటి చర్యలు తీసుకోలేదని తల్లిదండ్రులు తెలిపారు.స్కూల్‌లో ఘటనకు సంబంధించిన సీసీ ఫుటేజ్ తమ వద్ద ఆధారాలు కూడా చూడడం జరిగిందని తెలిపారు. పోస్టుమార్టం నివేదిక కూడా పోలీసులకుఅనుకూలంగా ఇచ్చారని ఆరోపించారు.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తమ కుమారుడి మృతికి కారణమైన రామిరెడ్డి చైతన్య, ప్రధాన నిందితుడు వార్డెన్ బాబ్జిను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించి తమకు న్యాయం చేయాలని తల్లిదండ్రులు కోరారు.బాధిత కుటుంబానికి ప్రజా సంఘాలు సంఘీభావం తెలిపారు

## వైభవంగా పొదిలి నిర్మామహేశ్వరస్వామి రధోత్సవం

### - పోటెత్తిన భక్త జన సందోహం





**కొనకనమిట్ల ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన పొదిలి నిర్మామహేశ్వరస్వామి రథోత్సవం సోమవారం కన్నుల పండుగగా జరిగింది.తొలుత పార్వతిదేవి, నిర్మామహేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు అర్చకులు మంత్రోచ్ఛరణతో ప్రత్యేక పూజలు నిర్వహించి రథంపై ఉంచారు. రథ చక్రాల కింద గుమ్మడికాయలు పెట్టి, కొబ్బరికాయలు కొట్టి రథాన్ని లాగటం ప్రారంభించారు. ఆలయ చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, మాజీ చైర్మన్ శామంతపూడి నాగేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేయించారు. హరా హరో శంభో శంకర అంటూ భక్తులు గొలుసు పట్టుకు రథాన్ని లాగుతూ ముందుకు కదిలారు. చిన్న బస్టాండ్, పెద్ద బస్టాండ్ మీదుగా రథోత్సవం సాగింది. సాయిబాబా గుడి సమీపంలో ప్రత్యేకంగా రాధాన్ని లాగేందుకు మహిళలకు అవకాశం కల్పించారు. ప్రతి ఏటా ఇక్కడ నుంచే మహిళలు రథాన్ని లాగటం ఆనవాయితీగా వస్తుంది. ఆలయం వద్దకు రథాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో లాగి భక్తిని చాటుకున్నారు. పొదిలి సీఐ రాజేష్ ఆధ్వర్యంలో పలువురు ఎస్సైలు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. దాతలు అడుగడుగునా మజ్జిగ ప్యాకెట్లు, మంచినీళ్లు ఉచితంగా అందించారు. పులిహోర పెరుగన్నం అందించడంతోపాటు అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున దాతలు నిర్వహించారు.

## రథోత్సవంలో పాల్గొన్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల



**కొనకనమిట్ల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

పొదిలి నిర్మామహేశ్వర స్వామి రథోత్సవంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తొలుతపూజలు నిర్వహించి పాల్గొన్నారు.ఆలయ మర్యాదలతో ఆయనకు ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణారెడ్డి, ఆలయ చైర్మన్ ఒగ్గు వెంకట రామయ్య, మాజీ చైర్మన్ శాంతపూడి నాగేశ్వరరావు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, నాయకులు కాటూరి పెద్దబాబు, ఎర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మరి ఇప్పుడు ఎంపీపీవాకా వెంకటరెడ్డి, టీడీపీ పట్టణ అద్యక్షులు ముళ్ళ కుద్దూస్, పోలేరమ్మ ఆలయ చైర్మన్ ముని శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు రసూల్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పొదిలి నిర్మామహేశ్వర రథోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అన్నా



**కొనకనమిట్ల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

పొదిలిలో సోమవారం జరిగిన నిర్మామహేశ్వర స్వామి రథోత్సవంలో మార్కాపురం వైసీపీ ఇన్‌చార్జి,గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు నాయకులతో కలిసి పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రథోత్సవంలో పాల్గొన్నారు. వీరితో పాటు వైసీపీ నాయకులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,కల్లం సుబ్బారెడ్డి, జి.శ్రీను, కొనకనమిట్ల మండల వైసీపీ కన్వీనర్ మోర శంకర్‌రెడ్డి, పలువురు నాయకులు ఉన్నారు.

## భారీగా పొదిలిలో అన్న సంతర్పణ

### - కిటకిటలాడిన గోపాలకృష్ణ డాల్ మీల్

### - భక్తుల ఆకలి తీర్చిన గునుపూడి చారిటబుల్ ట్రస్టు





**కొనకనమిట్ల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

పొదిలినిర్మామహేశ్వరస్వామి రథోత్సవం సందర్భంగా శనివారం భక్తులకు గునుపూడి వరలక్ష్మమ్మ, సుబ్బారావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు ఆకలి తీర్చారు.పొదిలి చిన్న బస్టాండ్ సెంటర్లోని గోపాలకృష్ణ డాల్ మీల్‌లో ఏర్పాటు చేసిన అన్నదానకేంద్రానికి వేలాదిమంది భక్తులు తరలి వచ్చారు.ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పురస్కరించుకుని రథోత్సవానికి వచ్చే భక్తులకు ట్రస్టు ప్రతినిధులు జీసీ సుబ్బారావు, గునుపూడి మధు, గునుపూడిభాస్కర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తుల ఆకలితీరుస్తున్న ట్రస్టు ప్రతినిధులకు భక్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్తూరులో అన్నదానాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే ఉడుముల



**కొనకనమిట్ల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

పొదిలి నిర్మామహేశ్వరస్వామి రథోత్సవం సందర్భంగా కొత్తూరులోని గుంటూరు సిమెంటు, పెయింట్ షాపు వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి భక్తులకు అన్నం వడ్డించి ప్రారంభించారు.పొదిలి నగర పంచాయతీ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గోలమారి చెన్నారెడ్డి, బోనం పిచ్చిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, 12వ వార్డు అధ్యక్షులు బ్రహ్మారెడ్డి, జిల్లా ఐటీ వింగ్ సెక్రటరీ కామునూరి వెంకటరావు, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహారావు(మేస్త్రీ), వెన్న సుబ్బారెడ్డి, ఒనం మోహన్‌రెడ్డి, పల్లెర్ల శ్రీనివాసరెడ్డి, మీగడ చిన్న ఓబుల్‌రెడ్డి,అనికాళ్ళ ఈశ్వర్‌రెడ్డి, గుంటూరు శ్రీనివాసరెడ్డి, పొదిలి, కొనకనమిట్ల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి గుంటూరి నాగిరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో 15 మంది కూలీలకు గాయాలు





**కొనకనమిట్ల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

పొదిలి మండలంలోని రామాపురం సమీపంలో కందిపంట కోయడానికి వెళ్లిన కూలీల ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటన సోమవారం జరిగింది. కంది పంట కోసిన వెంటనే తిరుగు ప్రయాణంలో రాములవీడులో కంది పంట కొట్టడానికి వెళ్తున్న ట్రాక్టర్ బోలానత పడిన ప్రమాదంలో సుమారు 15 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స చేశారు. కొందరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించారు.

## యుపీఎస్ సర్వేను పరిశీలించిన డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం మంగమూరు ఎస్సీకాలనీ నందు సోమవారం నాడు యుపీఎస్ ఫ్యామిలీ సర్వేను డిప్యూటీ ఎంపీడీవో పి.రవికుమార్ పరిశీలించారు. ప్రభుత్వం చేపట్టే సర్వే కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సచివాలయ సిబ్బందికి డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్ సూచించారు. సర్వేల ఆధారంగా భవిష్యత్తులో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయునన్నుందు వల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు.ప్రజలు కూడా సర్వే బృందానికి సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మంగమూరు పంచాయతీ అభివృద్ధి అధికారి ఎన్.ప్రతాప్ కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయంలో ధ్వజ మండప రేకుల షెడ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న దద్దాల

**కనిగిరి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

పీసీపల్లిమండలం పెద్ద ఇర్లపాడులో శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానంలో ఎనుముల ఉదయ్ భాస్కర్ ధర్మపత్ని విజయలక్ష్మి కుమార్తెలు జాహ్నవి, సునిధి(ఇనిమెర్ల), మైల చిన కొండయ్య ధర్మపత్ని రవణమ్మ ఎంపీటీసీ దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన ధ్వజ మండప రేకుల షెడ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి

## - మున్సిపల్ కమీషనర్‌కు సీపీఐ వినతిపత్రం



**కనిగిరి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

కనిగిరి మున్సిపాలిటీలో అదనపు మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని సీపీఐ నాయకులు మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి జీపీ రామారావు మాట్లాడుతూగార్లపాడుబస్టాండ్ ప్రభుత్వ కార్యాలయాలు ఎమ్మార్వో ఆఫీసు రిజిస్టర్ ఆఫీసు ఐసీడీఎస్ కార్యాలయం మండల పరిషత్ కార్యాలయం రైతు బార్ అన్న క్యాంటీన్ వివిధ ప్రభుత్వరంగ సంస్థల కార్యాలయాలు అన్ని ఒకే చోట ఉన్న కారణంగా పబ్లిక్ మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. పబ్లిక్ ప్రదేశంలో మూత్ర విసర్జన చేస్తున్న కారణంగా ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు సిగ్గుతో తలదించుకొని వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని గార్లపేట బస్టాండ్ నందు పార్కు ప్రదేశంలో ప్రయాణికులు, దుకాణదారులు విద్యార్థులు అనేక మంది మూత్ర విసర్జన చేస్తున్నారు. దీని వలన ఆ ప్రదేశం అంతా దుర్వాసనతో మహిళలు, ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి మున్సిపాలిటీ అధికారులు పరిశీలించి గార్లపేట బస్టాండ్ నందు, ప్రభుత్వ కార్యాలయాలు ఉన్న సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ తరుపున మున్సిపల్ కమీషనర్‌కు విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి ఏఐటీయుసీ నాయకులు షేక్ కాశిం పీరా, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సీహెచ్ పవన్ కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

# కనిగిరి విద్యార్థి అనుమానస్పద మృతి

## - ప్రత్యేక విచారణ కోరిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్‌గఫార్








**కనిగిరి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

కనిగిరికి చెందిన సయ్యద్ అలీ కుమారుడు కౌషిత్ అనే ఆరవ తరగతి విద్యార్థి సింగరాయకొండలోని శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్లో చదువుతూ అనుమానస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటనపై పూర్తి స్థాయి ప్రత్యేక విచారణ జరపాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ షేక్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌ను సోమవారం లేఖలో కోరారు. ఈ మేరకు జిల్లా పోలీసు అధికారికి లిఖిత పూర్వకంగా వినతిపత్రం సమరినపంచిన ఆయన, విద్యా సంస్థలో విద్యార్థి మృతి చెందడం అత్యంత దురదృష్టకరమని, సమాజాన్ని కలచివేసే సంఘటన అని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా పోలీసులపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పారదర్శక దర్యాప్తు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక పోలీసు అధికారులతో మాత్రమే కాకుండా, ప్రత్యేక విచారణ నిమిత్తం ప్రత్యేక అధికారులను నియమించి ఘటనపై క్షుణ్ణంగా దర్యాప్తు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. విచారణలో వాస్తవాలను వెలికితీసి, సాక్ష్యాధారాలు సేకరించి బాలుడి మృతికి కారణమైన వారెవ్వరైనా ఏ స్థాయి వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా పోలీసు శాఖ కఠిన చర్యలు చేపట్టి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ షేక్ తన వినతిపత్రంలో పేర్కొన్నారు.

# ముగ్ధ మనోహరం - శ్రీశైల శివరాత్రి రథోత్సవం

## - భక్తి పారవశ్యమైన భక్తులు



**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

పరమ పవిత్రమైన శ్రీశైలంలో మహాశివరాత్రి రథోత్సవం భక్తులను ముగ్దులను చేసింది. మల్లికార్జునస్వామి భ్రమరాంబదేవిలను అలంకరించిన రథం దేవాలయం వీధుల్లో విహరిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించి ముగ్ద మనోహరం చేసింది. వేద మంత్రోచ్చరణలు, మంగళ వాయిద్యాలు శివ నామస్మరణల మధ్య రథం కదలగా లక్షలాది భక్తులు హరహర మహాదేవ నినాదాలతో మార్మోగించారు. రథాన్ని తాకేందుకు భక్తులు పోటీపడుతూ పరమేశ్వరుని ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. భక్తి పరవశ్యంతో కన్నీటి పర్యంతులైన భక్తులు స్వామివారి దర్శనంతో తనివితీరా ఆనందాన్ని వ్యక్తపరిచారు. శివరాత్రి పవిత్ర దినం రథోత్సవం కన్నుల పండుగ సాగి ఆధ్యాత్మిక ఉత్సవాన్ని రెట్టింపు చేసింది. భక్తజన సందోహంతో కలకలలాడిన శ్రీశైలం క్షేత్రం పుణ్యమయంగా మారింది.

# దోర్నాలలో కాకతీయ కమ్మవారి సేవా సమితి

## అన్నదానంలో పాల్గొన్న ఇన్‌చార్జి గూడూరి





**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

మహాశివరాత్రి సందర్బంగా దోర్నాలలో కాకతీయ కమ్మవారి సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు జరుగుతున్న ఉచిత అన్నదాన కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పాల్గొని భోజనం వడ్డించారు. దోర్నాల మండలంలో కాకతీయ కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో మహ శివరాత్రి పర్వదినం సందర్బంగా శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి టెంపుల్ దర్శనానికి వెళ్తున్న భక్తులకు, యాత్రికులకు మూడవ రోజు ఉచిత అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండ పాలెం నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబుతో పాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొనటం జరిగింది.

# దోర్నాల - శ్రీశైలం ఘాట్ రోడ్డులో ఆర్టీసీ బస్సు ప్రమాదం

## - కిటికీ అద్దాలు నుండి బయటకి దూకిన ప్రయాణికులు

## - తప్పిన పెను ప్రమాదం - ఊపిరి పీల్చుకున్న అధికారులు







**పెద్దదోర్నాల,ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

దోర్నాల- శ్రీశైలం ఘాట్ రోడ్డులో చింతల సమీపంలో ఆర్టీసీ బస్సు సైడ్ మార్జిన్ గుంతలోకి దూసుకెళ్లి ఒక వైపు బోల్తా పడిన ఘటన కలకలం రేపింది. ప్రయాణికులతో నిండిన బస్సు ఒక్క సారిగా వేగం అదుపు తప్పి గుంతలోకి జారిపోయి ఒరిగి ఒక వైపు బోల్తా పడటంతో రపయాణికులు దిక్కుతోచని స్థితిలోతీవ్ర ఆందోళనకు గురై కిటికీ అద్దాలు పగులు కొట్టుకుని బయటకి లాగి కిందకి దూకారు. ఈ ప్రమాదాన్ని చూసిన ఇతర వాహనదారులు వాహనాలు ఆపుకుని ప్రయాణికులను బస్సు నుండి కిందకి దింపి రక్షించారు. శ్రీశైలం నుండి కర్నూలు వైపుకు వస్తుండగా మార్గమధ్యంలో చింతల సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. బస్సులో 47 మంది ప్రయాణికులు ఉన్నారు. ఎవరికి ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. ప్రమాదవశాత్తు బస్సు కుడి వైపు ఒరిగి ఉంటే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేదని భావిస్తున్నారు. మార్జిన్ గుంతలో వరగడంతో అదృష్టవశాత్తు పెను ప్రమాదం తప్పింది. బస్సులు క్రేన్ సహాయంతో బయటకు తీశారు. ఈ ప్రమాదం నుంచి తప్పించుకోవడంతో ప్రయాణికులు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఈ సంఘటనతో శ్రీశైలం రోడ్డు ట్రాఫిక్ స్తంభించి కొద్దిసేపు ఇబ్బంది జరిగింది. సమాచారం అందుకున్న ఎస్సై ఎస్.వెంకట రమణయ్య తన సిబ్బందితో హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకుని ఒరిగిపోయిన ఆర్టీసీ బస్సును సైడు మార్జిన్ గుంతలో నుండి క్రేన్ సహాయంతో బయటకు తీయించారు. భారీగా నిలిచిపోయిన వాహనాల ట్రాఫిక్‌ను తొలగించారు.ఎస్సై వెంకటరమణయ్య కేసు నమోదు చేసుకునిదర్యాప్తు చేస్తున్నారు.

# నేడు ప్రసన్నాంజనేయస్వామికి అరిటికాయల పూజ



**అద్దంకి , ఫిబ్రవరి 16,ప్రభాతవార్త**

సింగరకొండ శ్రీప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం ఉదయం అమావాస్య సందర్బంగా దేవస్థానంలో స్వామివారికి అరటికాయల పూజా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమము ఒంగోలు వాస్తవ్యులు బంధకవి ప్రవీణ్, భార్య మధుమాలతి పిల్లలు మోక్ష ఆదిత్య, పద్మావతి ఆధ్వర్యంలో ఈ పూజ కార్యక్రమం జరుగును.యావన్మంది భక్తులు స్వామివారి అలంకారం చూసుకొని తీర్థప్రసాదం తీసుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో పాలకమండలి అధ్యక్షులు చుండూరు మురళీ సుధాకర్ రావు, దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ మదమంచి తిమ్మనాయుడు, పాలకవర్గ సభ్యులు ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు.

# ఘనంగా శివ,పార్వతుల రథోత్సవం

## - అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు









**అద్దంకి , ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

అద్దంకిలో సోమవారం సాయంత్రం మహాశివరాత్రి పర్వదిన అనంతరం పాత శివాలయం వద్ద నుండి శివ పార్వతుల రథోత్సవం కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా సాగింది. పాత శివాలయం వద్ద నుండి ప్రారంభమైన ఈ రథోత్సవం భవానీ సెంటర్‌లోని ఆలయం వరకు సాగింది.శివరాత్రి పండుగ సందర్భంగా అమ్మవారిని ఆలంకరించి గార్లపాటి శ్రీనివాసరావు గృహం నుండి ఊరేగింపుగా చిన్ని రామలింగేశ్వరరావు గృహంవద్ద స్వామి వారితో అమ్మవారిని ఊరేగింపుగా శివాలయం వరకు అత్యంత భక్తి శ్రద్దలతో తరలించి ఘనంగా పూజలు నిర్వహించారు. రెండవరోజున రథోత్సవ కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖులతోపాటు గార్లపాటి శ్రీనివాసరావు దంపతులు, చిన్ని రామలింగేశ్వరరావు దంపతులతోపాటు, వారి బంధువులు, పట్టణంలోని పలువురు ప్రముఖులు, అధికారులు నల్లూరి మస్తాన్‌రావు, సి.ఐ. ఎ.సుబ్బరాజుతోపాటు పలువురు పట్టణ ప్రజలు ఈ రథోత్సవంలో పాల్గొని రథాన్ని లాగి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు.

# చీరాలలో అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటు చేయాలి



**చీరాల టౌన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

భారతరత్న మిసైల్ మాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాన్ని చీరాల పట్టణంలో ఏర్పాటు చేయాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా సోమవారం చీరాలమున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ మించాల సాంబశివరావుకు వినతిపత్రం అందజేశారు. సందర్భంగా జిలాని మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి ప్రగతిలో నిలిపిన మహోన్నతమైన వ్యక్తి ఏపీజే అబ్దుల్ కలాం అని కొనియాడారు. ఇటువంటి వ్యక్తి విగ్రహం చీరాలలో నెలకొల్పాల్సిన అవసరం ఖచ్చితంగా ఉందని చెప్పారు. చీరాల నడి సెంటర్లో అబ్దుల్ కలాం విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రమేష్, జానీ, సత్తార్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ మించాల



**చీరాల టౌన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

చీరాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అన్నా క్యాంటీన్‌ను చీరాల మున్సిపల్ చైర్మన్‌మించాల సాంబశివరావు సోమవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా అక్కడ ఉన్న ఫుడ్ క్వాలిటీ, పరిశుభ్రతను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న క్యాంటీన్‌లో సిబ్బంది క్వాలిటీ మెయింటింగ్ చేస్తూ, పరిశుభ్రతగా ప్రజలకు ఆహారాన్ని అందిస్తున్నారని, ఇంకా మెరుగైన సర్వీసు నిర్వహించాలని సిబ్బందికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి వైఎస్సార్‌సీపీ అభివృద్ధిపై దృష్టి పెడతాం

## - మండల పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసరెడ్డి



**హనుమంతునిపాడు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

గ్రామ స్థాయిలో వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని పెద్ద గొల్లపల్లి గ్రామంలో కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీల నిర్మాణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల విజయభాస్కర్‌రెడ్డి, గ్రామ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి మోర వెంకటన్నారాయణరెడ్డి, ఎర్రంరెడ్డి ఈశ్వర్‌రెడ్డి, సానికొమ్ము వెంకట్‌రెడ్డి, దేవిరెడ్డి ప్రసాద్‌రెడ్డి, దేవిరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి, వెన్న తిరుపతిరెడ్డి, గడ్డం తిమోతి, గ్రామ ప్రజలు, పంచాయతీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంతో పాల్గొన్నారు.

# గవినివారిపాలెంలో పశువైద్యుని నియమించాలి




**చీరాల టౌన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

గవినివారిపాలెంలో పశువైద్యుని పర్మినెంట్‌గా నియమించాలని వైఎస్సార్‌సీపీ రైతు విభాగ అధ్యక్షుడు కావూరిరమణారెడ్డి సోమవారం కలెక్టర్‌ను కలిసిఅర్జీ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గవినివారిపాలెం పంచాయతీలో 18 నెలలుగా పశువైద్యుడు లేక రైతులుతీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బుర్లవారిపాలెం, పిట్టువారిపాలెం, కావూరివారిపాలెం, దేవినూతల గ్రామాలు అన్ని కూడా ఈ పరిధిలోకి వస్తాయి అని పశువైద్యుడు లేకపోవడంతో ఆ గ్రామంలో ఉన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎక్కువగా ఈ గ్రామాలలో గొర్రెల పెంపకం దారులు, పశుపెంపకం దారులు ఎక్కువగా ఉండడంతో ఇక్కడ పర్మినెంట్ డాక్టర్ అవసరం చాలా ఉందని ఇన్‌చార్జి డాక్టర్ ఎప్పుడు వస్తాడో తెలియదు దాని ద్వారా కాంపౌండర్లు వచ్చి వైద్యం చేసి వెళ్తున్న పరిస్థితి ఇక్కడ నెలకొందని తక్షణమే గవినివారిపాలెంలో పశువైద్యుడిని నియమించాలని ఆయన ప్రజా సమస్యల పరిష్కారవేదికలో కలెక్టర్‌నికలిసిఅర్జీ అందజేశామన్నారు.కార్యక్రమంలోరైతులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలక్షేత్ర వైశిష్టంపై వ్యాఖ్యానం

## - ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు





**ఒంగోలు , ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

భూకైలాసంగా విరాజిల్లుతున్న శ్రీశైల పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి రోజు లింగోద్భవ సమయంలో జరిగిన పాగాలంకరణ చూడటం మోక్షదాయకం అని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. శ్రీశైల పుణ్యక్షేత్రంలో జరిగిన శివరాత్రి వేడుకల్లో పాగాలంకరణకు ఆయన వ్యాఖ్యాతగా వ్యవహరించారు. శివలీలలు, శివమహత్యం, శ్రీశైలక్షేత్ర వైశిష్టంపైవ్యాఖ్యానం నిర్వహించినట్లు తెలిపారు.వీరితో పాటు వ్యాఖ్యాతలుగా ప్రముఖపండితులు మహంతయ్య, హయగ్రీవాచార్యులు వ్యవహరించినట్లు తెలిపారు. పొన్నూరు వేంకట శ్రీనివాసులు శ్రీశైల పుణ్యక్షేత్రంలో వ్యాఖ్యాతగా వ్యవహరించటంపట్ల పలు సాహితీ, ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# వైసిపి కార్యకర్తలు,కుటుంబ సభ్యులపై దాడులను సహించం

## - బాధితులకు న్యాయం జరిగే వరకూ పార్టీ అండగా ఉంటుంది

## - వైసిపి ఇన్చార్జ్ అశోక్‌కుమార్



**కొరిసపాడు, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త**

వైసిపి కార్యకర్తలు కుటుంబ సభ్యులపై దాడులు నిర్వహిస్తే సహించమని,బాధితులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని అద్దంకి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని బొద్దువానిపాలెం గ్రామంలో కూటమి నాయకుల భౌతిక దాడులలో గాయపడిన పెద్దిరెడ్డి సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను ఆయన వైసీపీ నాయకులు అద్దంకి ఏఎంసీ మాజీ చైర్మన్ వై వి భద్రారెడ్డితో కలిసి పరామర్శించారు. పరామర్శల అనంతరంవైసీపీ నాయకులు మాట్లాడుతూ మంత్రిగారి నియోజకవర్గంలో ఇలాంటి వ్యక్తిగత దాడులు, భౌతిక దాడులు జరగటం గర్హనీయమన్నారు. నియోజకవర్గంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా మంత్రి కాపాడాలని హితవుపలికారు. ఈ పరామర్శలో వారి వెంట గ్రామ వైసిపి నాయకులు పెద్దిరెడ్డి శివారెడ్డి మండలంలోని పలు గ్రామాల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి ఇలాకాలో సుపరిపాలన. అభివృద్ధికి, శాంతి భద్రతలకు ప్రాముఖ్యం

## - పాలనలో పారదర్శకత, వ్యక్తిగత దాడులకు, ఘర్షణలకు ఆమడ దూరం

## - బొడ్డువానిపాలెం గ్రామ సర్పంచ్, టిడిపి నాయకులు



**కొరిసపాడు , ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

వ్యవసాయ భూములలోని వ్యక్తిగత వివాదాలకు రాజకీయ రంగు పులిమి ప్రశాంతంగా ఉన్న పల్లెలలో శాంతి భద్రతలకు భంగం కలిగించవద్దని వైసీపీ నాయకులకు బొద్దు వాని పాలెం గ్రామ సర్పంచ్, టిడిపి నాయకులు హితవు పలికారు. రెండు రోజుల క్రితం గ్రామంలోని రెండు కుటుంబాలు వ్యవసాయ భూములలోని చెట్లు తొలగించే విషయమైవివాదం జరిగింది. ఆ విషయమై వేరు వేరు సామాజిక వర్గాలకు చెందిన రెండు కుటుంబాలు ఘర్షణపడి మేదరమెట్ల పోలీసులను ఆశ్రయించారు. ఈ విషయమై విచారణ జరిపి మేదరమెట్ల పోలీసులు ఇరు వర్గాలపై కేసులు కూడా నమోదు చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం వైసిపి నాయకులు గ్రామానికి వచ్చి వ్యక్తిగత విషయాలకు రాజకీయ రంగపులిమి గ్రామంలో సామాజిక వర్గాల మధ్య విద్వేషాలకు ఆజ్యం పోయడం విచారకరమన్నారు. అంతేకాక అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ వివాద రహితుడైన మంత్రి గొట్టిపాటి పై నిరాధార ఆరోపణలు చేయడం తాము ఖండిస్తున్నా మన్నారు. ఇలాంటి నిరాధార అసత్య ఆరోపణలు మంచిది కాదని గ్రామ ప్రశాంతతకు భంగం కలిగించ వద్దన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేరెళ్ల సుబ్బయ్యతో గ్రామ టిడిపి ప్రెసిడెంట్ చింతం సుబ్బారావు మండల,టిడిపి ప్రధాన కార్యదర్శి గండే ఎస్కేల్, టిడిపి నాయకులు చింతం అంజయ్య, గుమ్మడిల్లి కొండలు,మస్తాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీల విజేతలకు రోటరీ ఘన సత్కారం





**అద్దంకి, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త**

రోటరీ కార్యాలయంలో రోటరీ క్లబ్ సింగరకొండ, జానపద కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో,ఎన్టీఆర్ కళాపరిషత్ రాష్ట్రస్థాయి కోలాటం (జూనియర్ విభాగం) పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన చెన్నుపల్లి నాగేశ్వరరావు (దాస భారతీయ జానపద కళాక్షేత్రం అధ్యక్షులు)కు అభినందన సభ జరిగింది. సోమవారం సాయింత్రం 6 గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు,జానపద కళాపీఠం సభ్యులు,దాస భారతీయ జానపద కళాక్షేత్రం సభ్యులు, మిత్రులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాడేపల్లి దివాకర్ దత్తు ,వై.రమేష్, లెవీ ప్రసాద్, బివికె కృష్ణారెడ్డి ,కాకర్ల వెంకటేశ్వర్లు, ప్రతిభామూర్తులు అధ్యక్షులు కోటయ్య,మహాలక్ష్మిరెడ్డి,చెన్నుపల్లి వీరాంజనేయులు,మన్నం త్రిమూర్తులు,చిన్ని మురళీకృష్ణ, మల్లాది శ్రీనివాసరావు, పంగులూరు మండల విద్యాశాఖ అధికారి గోగుల వీరాంజనేయులు,జ్యోతి రమేష్, షేక్ మస్తాన్ మొదలగు జానపద కళాపీఠం సభ్యులుపాల్గొన్నారు. రోటరీ అధ్యక్షులు, జానపద కళా పీఠం అధ్యక్షులు మాట్లాడుతూ కళలకు అద్దంకి పుట్టినిల్లుని అటువంటి 64 కళలను సంస్థలను పోషిస్తున్నటువంటి గడ్డ అద్దంకిని, అలాగే అద్దంకికి రాష్ట్ర వ్యాప్త గుర్తింపు తీసుకొచ్చినట్టు, చెన్ను పల్లి నాగేశ్వరరావు ఇంకా ఇటువంటి అవార్డులు చాలా తీసుకురావాలని అభినందించారు.

# చిన్నపాలెంలో లేగదూడల అందాల పోటీలు



**వలేటివారిపాలెం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

రాష్ట్రీయ గోకుల్ మిషన్ వారి ఆదేశాల మేరకు వలేటివారిపాలెం మండలం పశువైద్యాధికారి డాక్టర్ సుధాకర్ అధ్యక్షతన లేగదూడల అందాల పోటీలు మండలంలోని చిన్నపాలెం దగ్గర ఈనెల 17న 9గంటలకు నిర్వహిస్తున్నారని వలేటివారిపాలెం ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరక్టర్ ఎంతోటి చెన్నకేశవులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పశువుల యజమానులకు బహుమతులు అందజేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, నాయకులు, పశువైద్యులు, పశుపోషకులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మత్స్యకారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

## - ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్



**నాగులుప్పలపాడు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

మండలంలోని కనపర్తి పంచాయతీ పరిధిలోని మేకల సోమయ్య పుట్టపుపాలెంలో మత్స్యకారులకు బోటు మోటర్ల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్‌కుమార్ మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవి, ఫిషర్స్ ఏడీ, ఎఫ్‌డీఓ ఆశా,జిల్లా సొసైటీ ప్రెసిడెంట్ పెరయ్య,పార్లమెంట్ సెక్రటరీ దార్ల రామారావు, మండల సెక్రటరీ కాకర్లలక్ష్మీ, వరప్రసాద్, నియోజకవర్గ ఎస్సీ సెల్ చాట్ల నారాయణ, ఏఎంసీ డైరక్టర్ పైడి నాగేశ్వరరావు, ఈదర రాజా,మేకల మార్కు,మండల ఉపాధ్యక్షులు పీకా బైరాగి, నన్నూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

